ప్రజాశక్తి
ఆదివారం 15 జనవరి 2023
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

పండగ వేళ..

ప్రజ్వరిల్లిన ఉక్కు నినాదం

- భోగి మంటల వద్ద 'సేవ్ వైజాగ్ స్టీల్' కార్యక్రమాలు
- స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటానికి విశాఖ వాసుల విశాల మద్దతు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భోగి మంట వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

భోగి పండగ వేళ ఉమ్మడి విశాఖ జిల్లాలో 'ఉక్కు' నినాదం మార్మోగింది. సంక్రాంతి వేడుకల్లో 'సేవ్ వైజాగ్ స్టీల్' పేరిట విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, సిఐటియు ఇచ్చిన పిలుపును విశాఖ వాసులు అందిపుచ్చుకున్నారు. పౌర, ప్రజా, కాలనీ సంఘాలతో పాటు సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన వాడవాడలా శనివారం భోగి మంటల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఒక్కో కట్టెనూ భోగి మంటలో వేస్తూ 'సేవ్ వైజాగ్ స్టీల్, విశాఖ ఉక్కును కాపాడుకుంటాం, విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అంటూ నినదించారు. కొన్నిచోట్ల ప్లకార్డులు ప్రదర్శించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినదించారు.

కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం అమ్మడాన్ని నిరసిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్దనున్న విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల దీక్షా శిబిరం ఆవరణలో సిఐటియు మిగతా 2లో..

వాడవాడలా జిఒ1 ప్రతుల దగ్ధం

వార్త 8లో..

ఎగిరే పతంగమా.. వర్ణ విహంగమా

వార్త 2లో..

వామ్మో 'వందే భారత్'

సామాన్యులు అందుకోలేనంతగా ప్రయాణ ఛార్జీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మేకింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా రూపొందించామని చెబుతున్న వందేభారత్ రైలు విశాఖ - సికింద్రాబాద్‌ల మధ్య నడవనున్న క్రమంలో నిర్దేశించిన ప్రయాణ ఛార్జీలు 'వామ్మో' అనిపిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఈ నెల 15న సికింద్రాబాద్‌లో ఈ రైలు మిగతా 2లో..

ఎల్లవేళలా మా వ్యాపారాభివృద్ధిని కోరుకుంటున్న మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
SRI ARUDHRA'S
BHAI GROUP OF BUSINESS SINCE 2020
Aarudhra's Rail Mandi & Restaurant
8886577792
7396444999
Aarudhra's Rail Mandi & Resturant

నర్సీపట్నంలో నూతనముగా ప్రారంభమయిన
శ్రీ ఆరుద్ర వారి రైల్ మండి & రెస్టారెంట్
మా ప్రత్యేకతలు :
◆ మండి స్టైల్ బిర్యానీ ◆ సీజలర్స్ ◆ స్టాటర్స్ ◆ తందూరి
◆ కబాబ్ ◆ మిల్క్‌షేక్స్ ◆ మాక్టైల్స్ ◆ ఫలుడా
BHAI MULTI RESTUARANT & FOOD COURT
భాయ్ మల్టీ రెస్టారెంట్ ఫుడ్ కోర్ట్
బ్రాంచి-1: రిలయన్స్ పెట్రోల్ బంక్ ప్రక్కన, ఆర్.టి.ఓ. కార్యాలయం ఎదురుగా
బ్రాంచి-2: యక్కల రామకృష్ణ ఆసుపత్రి ఎదురుగా, రామారావుపేట, నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.

సంక్రాంతి శుభాకాంక్షలు
లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ సభ్యులకు, లారీఓనర్స్‌కు మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
అన్నంనీడి శ్రీనివాసరావు
ప్రొ॥ శ్రీలేఖ ట్రాన్స్‌పోర్టు మరియు వి.డి.యల్.ఎస్.ఎ. ప్రెసిడెంట్
సెల్ : 9949981444
THE VISAKHAPATNAM DISTRICT LORRY SUPPLIERS ASSOCIATION
Cont. 9348723888, 9347620444, 9866110812

Happy Sankranti Greetings to all
VIBRANT IIT & NEET ACADEMY
COLLEGE CODE : 02007
SVPR Jr. College
For Student of Std. 11th and 12th
◆ IIT-JEE
JEE MAIN /
JEE ADVANCED
◆ NEET
◆ FOUNDATION
8th, 9th and 10th
Specializes in Physics, Chemistry, Mathematics & Biology from Concepts to Complete mastery of the subjects
Limited Strength
Personal Care
Assured Success
Admissions are in Open
Only Right Coaching Delivers THE BEST RESULTS.
DIGITAL SELF LEARNING METHODOLOGY FOR TIME QUALITY TEACHING.
SMART MATERIAL [SCAN & LEARN] ANY TIME DOUBT ACESSING.
EQUIPPED LABS & INFRA FOR SHEER COMFORT.
UPDATED STAFF FOR ALL ROUND DEVELOPMENT OF STUDENTS.
NCERT / NEP MODEL CIRRICULUM FOR NATIONAL LEVEL APPROACH.
ONLINE & OFFLINE TESTING - REVIEW SYSTEM - RECTIFICATION.
MORE THAN 40% STRIKE RATE EACH YEAR (MORE THAN ANY CORPORATES).
STRESS FREE & RECURRENT ACCESS EDUCATION TO SUSTAIN PRESSURE.
KURMANNAPALEM BRANCH : # 101, Balaji Pride, Opp. Radio Station Tower, Sathavahananagar, Kurmannapalem-530046. Cell: 98487 44722
Centre of Excellence for IIT&-JEE/NEET Preparaction

ఎల్లవేళలా మా వ్యాపారాభివృద్ధిని కోరుకుంటున్న మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు
సంక్రాంతి శుభాకాంక్షలు
Md. Taj
NEEHAYATH ALI OPTICALS
Near SBI Bank, Madhurawada, Srivalli Nagar, Visakhapatnam - 48
Cell : 99491 89597, 82476 14477

మొదటి పేజీ తరువాయి..

ప్రజ్వరిల్లిన ఉక్కు నినాదం

జగదాంబలో డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన..

ఆధ్వర్యంలో భోగి మంట వేశారు. ప్రజలు ఒక్కో కట్టెనూ మంటలో వేసి 'సేవ్ స్టీల్‌ప్లాంట్, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం, ప్లాంట్ అమ్మకం ఆపాలి, అమ్మేదెవడురా.. కొనేదెవడురా' అంటూ పెద్ద పెట్టున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లు అవుతోందన్నారు. నాటి నుంచి నేటి వరకూ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రజలను, కార్మికులను కదిలించి ఉద్యమిస్తున్నాయని గుర్తుచేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమను నెలకొల్పకపోగా ఉన్న వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. స్టీల్‌ప్లాంట్ తెలుగు ప్రజలు ఐక్యంగా పోరాడి సాధించుకున్న ప్రభుత్వరంగ సంస్థని, దీనిని అమ్మే హక్కు ఎవడికీ లేదని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం వెనక్కుతగ్గే వరకూ ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు కార్మికవర్గం కంకణం కట్టుకుందన్నారు. బిజెపి ఎంపీ జివిఎల్.నరసింహారావు, స్థానిక ఎమ్మెల్సీ మాధవ్‌ను ప్లాంట్‌ను అమ్మడానికి, ప్రభుత్వ రంగాన్ని నాశనం చేయడానికి ప్రజలు ఎన్నుకోలేదని గుర్తుచేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెఎం.కుమార్ మంగళం, నాయకులు ఎం.సుబ్బారావు, వై.రాజు, కెవిపి.చంద్రమౌళి, కె.చంద్రశేఖర్, కె.కుమారి, కె.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

మరోవైపు అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారానికి 653వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు జగదాంబ జోన్ నాయకులు కూర్చున్నారు. జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి మాట్లాడారు.

వామ్మో 'వందే భారత్'

ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ప్రయాణ ధరలు సామాన్యులకు అందుబాటులో లేని విధంగా భారీ స్థాయిలో ఉండటంతోపాటు ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ధర సుమారుగా విమాన టికెట్ ధరకు సమానంగా ఉండటంతో ఇది కేవలం సంపన్నుల కోసం మాత్రమే ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ వందే భారత్ రైలులో విశాఖపట్నం - సికింద్రాబాద్‌కు చైర్‌కార్ ధర రూ.1720, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ.3170గా నిర్ణయించారు. ఇది సాధారణ చైర్ కార్ ధరతో పోలిస్తే వంద శాతం అధికం. శనివారం ఉదయం 8 గంటల నుంచి రైలు టిక్కెట్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. వాటిని పరిశీలిస్తే విశాఖపట్నం - రాజమండ్రి మధ్య చైర్ కార్ ధర రూ.625, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ.1215, విశాఖపట్నం - విజయవాడ మధ్య చైర్ కార్ ధర రూ.960, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ.1825, విశాఖపట్నం - ఖమ్మం మధ్య చైర్ కార్ ధర రూ.1115, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ.2130, విశాఖపట్నం - వరంగల్ మధ్య చైర్ కార్ ధర రూ.1310, ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ధర రూ.2540గా ఉంది.

పలు రైళ్లు రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు రైల్వే డివిజన్‌లోని పలాస -విశాఖపట్నం విభాగంలో భద్రతా సంబంధిత పనులు, ఆధునీకరణ పనులు జరుగుతున్న దృష్ట్యా కొన్ని రైళ్లను రద్దు చేస్తూ, మరికొన్నింటిని రీ షెడ్యూల్ చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. 18526/18525 విశాఖపట్నం-బ్రహ్మపూర్- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 22820/22819 విశాఖపట్నం-భువనేశ్వర్- విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, 08522/08521 విశాఖపట్నం- గుణుపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్, 08532/08531 విశాఖపట్నం-పలాస- విశాఖపట్నం ప్యాసింజర్ రైళ్లు జనవరి 19న రద్దయ్యాయి. 22874 విశాఖపట్నం-దిఘా ఎక్స్‌ప్రెస్ రైలు 3 గంటలా 30 నిమిషాలు ఆలస్యంగా జనవరి 19న సాయంత్రం 19 గంటలకు బయలుదేరే విధంగా రీషెడ్యూల్ చేశారు. 12830 భువనేశ్వర్-చెన్నై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 3 గంటలా 30 నిమిషాలు ఆలస్యంగా ఈ నెల 19 మధ్యాహ్నం 15.40 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరే విధంగా మార్పు చేశారు. 18417 పూరీ - గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ 30 నిమిషాలు ఆలస్యంగా ఈ నెల 19న మధ్యాహ్నం 12.30 గంటలకు పూరీ నుండి బయలుదేరే విధంగా రీషెడ్యూల్ చేశారు. 18118 గుణుపూర్-రూర్కెలా ఎక్స్‌ప్రెస్ గంట ఆలస్యంగా 19న సాయంత్రం 16.30 గంటలకు గుణుపూర్‌లో బయలుదేరే విధంగా నిర్ణయం తీసుకున్నారు. 11020 భువనేశ్వర్-సిఎస్‌టి ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్ గంటా 30 నిమిషాలు ఆలస్యంగా ఈ నెల 19 సాయంత్రం 16.50 గంటలకు భువనేశ్వర్‌లో బయల్దేరుతుంది. 12703 హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ గంటా 45 నిమిషాలు ఆలస్యంగా ఆ రోజు ఉదయం 10.20 గంటలకు హౌరాలో బయల్దేరేలా రీషెడ్యూల్ చేశారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించాలని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి కోరారు.

ఎగిరే పతంగమా.. వర్ణ విహంగమా

సాగర తీరంలో ఊపందుకున్న గాలిపటాల అమ్మకాలు

ఆర్‌కె.బీచ్‌లో ఎగురుతున్న పతంగులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సాగర తీరంలో పతంగులు రెపరెపలాడుతున్నాయి. వివిధ రంగుల్లో.. పలు ఆకృతుల్లో గగనతలంపై ఇప్పటికే విహరిస్తున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో పలువురు ఇసుక తిన్నెలపై నిల్చొని ఆనందోత్సాహాల నడుమ వీటిని ఎగురవేస్తున్నారు. చిన్నా, పెద్దా అన్న తారతమ్యం లేకుండా వీటిని ఎగురవేసేందుకు తీరం కేరాఫ్‌గా మారడంతో పలువురు కాళీమాత గుడి నుంచి వైఎంసిఎ వరకు స్టాల్స్ ఏర్పాటు చేసి పతంగులను, దారాలను విక్రయిస్తున్నారు. యాంగ్రీ బర్డ్స్, గుడ్లగూబ, గ్రద్ద, చేప తదితర ఆకృతుల్లో లభిస్తున్న గాలిపటాలు చిన్నారులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. సైజు, ఆకృతిని బట్టి ఒక్కో గాలిపటాన్ని రూ.25 నుంచి రూ.వెయ్యి మధ్య ధరల్లో విక్రయిస్తున్నారు. కురుసుర సబ్‌మెరైన్ సమీపంలో చాలా మంది తమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పతంగులను ఎగురవేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

నగరంలో పతంగుల విక్రయ కేంద్రాలు

నగరంలోని అల్లిపురం, పూర్ణా మార్కెట్, అక్కయ్యపాలెం బజారుల్లో ఏళ్ల తరబడి అనేక కుటుంబాలు గాలిపటాలను విక్రయిస్తూనే జీవనం సాగిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఒక్కో గాలిపటం రూ.5 నుంచి రూ.500 మధ్య ధరలో లభ్యమవుతోంది. వీటితో పాటు మాంజాపట్టిన దారం, స్పైడ్ దారాలను విక్రయిస్తున్నారు. ఎక్కువ మంది పతంగులతో పాటు ధారాన్ని కొనుగోలు చేస్తున్నారు.

ఎన్నెన్నో వర్ణాలు

గతంతో పోలిస్తే గాలిపటాల తయారీలో అనేక మార్పులు సంతరించుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త తరహా పతంగులు మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. రెడీమేడ్‌గా అందరికీ నచ్చేలా పలు డిజైన్లలో గాలిపటాలు అందుబాటులోకి వచ్చాయి. దళసరి ప్లాస్టిక్ కాగితంతో తయారు చేసిన వాటికి ప్రస్తుతం డిమాండ్ ఉంది. నగరంలో విక్రయించే పతంగుల్లో ఎక్కువ భాగం హైదరాబాద్, కోల్‌కత్తా, ఖరగ్‌పూర్‌ల నుంచి దిగుమతి చేసుకున్నవే ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా తయారీ సంస్థలు ఉండటంతో నగర వ్యాపారులు అక్కడి నుంచే ఆర్డర్లపై నగరానికి తెప్పిస్తున్నారు. ఇక ప్లాస్టిక్, పాలిస్టర్, వస్త్రాలతో చేసిన వాటికి గిరాకీ ఎక్కువగా ఉంది. సినీ తారలు, రాజకీయ నాయకులు, కార్టూన్ చిత్రాలతో కూడుకున్న పతంగులు అనేకం నగరంలో దర్శనమిస్తున్నాయి. గతంలో రూ.2కి కూడా గాలిపటం అమ్మేవారు. ఇప్పుడు రూ.5 చెల్లిస్తే తప్ప గాలిపటం దొరకడం లేదు. అతి తక్కువగా రూ.5 నుంచి, గరిష్ఠంగా రూ.3 వేల ధరలో గాలిపటాలను విక్రయిస్తున్నట్లు అల్లిపురంలోని గాలిపటాల వ్యాపారి బొట్టా భవాని శంకర్ తెలిపారు. గతంలో రూ.5 వేలు ధర పలికే గాలిపటాలను కూడా విక్రయించామన్నారు. అవి ప్రత్యేకంగా తయారు చేయబడి చైనా నుంచి దిగుమతి అయ్యేవని, కేంద్ర ప్రభుత్వం చైనా నుంచి గాలిపటాల దిగుమతులను నిషేధించడంతో అంత ధరలో ఉన్న గాలిపటాల అమ్మకాలు జరగడం లేదన్నారు. గత రెండేళ్లగా కరోనా కారణంగా గాలిపటాల అమ్మకాలు అతి తక్కువగా ఉండేవని, ఈ ఏడాది కరోనా సమస్య లేనందున వ్యాపారం బాగా సాగుతోందని చెప్పారు. ఖరీదైన గాలిపటాలకు జిఎస్‌టి కూడా వర్తిస్తుందన్నారు. 10 నుంచి 12 శాతం జిఎస్‌టి వసూలు చేస్తుండడంతో ధర పెరిగినట్లు అనిపిస్తోందన్నారు.

పలుచోట్ల భోగి వేడుకలు

సీతమ్మధార : వైసిపి ఉత్తర నియోజకవర్గం కార్యాలయం వద్ద భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె.రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భోగి, సంక్రాంతి పండుగలు తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. 49వ వార్డు పరిధి ఎన్‌జిఓస్ కాలనీలో ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లారు. వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు ఆయనతో ఉన్నారు. ఇరువురూ కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని సాంస్కృతిక వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో నీలి రవి, ఇఇ ప్రసాద్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

సిరిపురం : ఇసుకతోట గ్రామ ప్రజలతో కలిసి సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ భోగి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జగన్ మురారి, నొల్లు నాగరాజు, దల్లి కనకరాజు, సాయి ప్రియ, మధుసూదన రాము పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డు టిడిపి కార్పొరేటర్ ముక్కు శ్రావణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండగ తెలుగు ప్రజల పండగని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు ముక్కు కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాధవధార : కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. మాధవధార కోదండ రామాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు పేడాడ రమణకుమారి, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, టిడిపి 50వ వార్డు అధ్యక్షులు ససపల వరప్రసాద్, బిజెపి అధ్యక్షురాలు తమ్మినేని పద్మజ హాజరయ్యారు. అసోసియేషన్ అధ్యక్షులు నంబాల ఈశ్వరరావు ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. నంబాల ఈశ్వరరావు, ససపల శ్రీకాంత్, అన్నెపు తారక రవికుమార్, ససపల వెంకటరావు, ససపల భాను ప్రకాష్, ససపల హరిబాబు, పేడాడ మణి, ససపల లక్ష్మీకాంత్, ససపల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం : 25వ వార్డు పరిధి సీతంపేట హరిజన వీధిలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి సురగాల అపర్ణ, రెండో బహుమతి జామి తులసి, మూడో బహుమతి కొమ్ము జ్యోష్న గెలుపొందారు. కాంగ్రెస్ ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు పెద్దాడ నాగు, పెద్దాడ సుజాత పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పెద్దాడ వాసు, లక్ష్మణరావు, శివ, కనకరాజు, వెంకటరెడ్డి, వినయ్ పాల్గొన్నారు.

రైతు బజార్లు కిటకిట

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సంక్రాంతి సందర్భంగా నగరంలోని అన్ని రైతుబజార్లకు ఆ పండగ శోభ శనివారమే వచ్చి చేరింది. ఆదివారం జరిగే సంక్రాంతి వేడుకకు అవసరమైన కూరగాయలు, పండ్లు, పూజా సామగ్రి కొనుగోలు చేయడానికి జనం రైతుబజార్ల బాట పట్టారు. శుక్ర, శనివారాలలో నగరంలోని 13 రైతుబజార్లకు పెద్ద సంఖ్యలో వినియోగదారులు రావడం కనిపించింది. సంక్రాంతి రోజున ఆలయాల్లో పితృదేవతల కోసం ఇచ్చే స్వయంపాకం (పొత్తర్ల)లో వినియోగించడానికి కంద, గుమ్మడికాయ, అరటి, చిక్కుడు, తోటకూర వంటివి అధికంగా కొనుగోలు చేశారు. వినియోగదారుల సౌకర్యార్థం కంద, గుమ్మడిని ముక్కలుగా కోసి రూ.10 చొప్పున విక్రయించారు. గిరిజన రైతులు ఎర్రటి చెరుకు గడలు తీసుకువచ్చి విక్రయించారు. చిన్నది రూ.30, పెద్దది రూ.40 ధర పలికింది. పండగ మూడు రోజుల సమయంలో ఇంటికి అవసరమైన కూరగాయలు, కిరాణా సరుకులను సైతం రైతుబజార్లలో కొనుగోలు చేశారు. నగరంలోని ఎంవిపి.కాలనీ, సీతమ్మధార వంటి పెద్ద పెద్ద రైతు బజార్లతో పాటు, పెదవాల్తేరు, నరసింహనగర్, కంచరపాలెం, గోపాలపట్నం, మద్దిపాలెం, గాజువాక ప్రాంతాలలోని రైతు బజార్లు కూడా కిటకిటలాడాయి. అలాగే పాత నగరంలోని పూర్ణా మార్కెట్‌కు కూడా వినియోగదారులు వందలాది మంది తరలివచ్చారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : ELURU
O.S.NO.370/2014

Between:
Pilli Madhusudhana Rao ***...PLAINTIFF***
VS
Pilli Koteswara Rao & others
...DEFENDANTS

NOTICE

7th DEFENDANT:
7) Pilli Sudharshan alias Suman, S/o. Rama Cahndra Rao, C/o. Pilli Nirmala, Old Age Home, Premasamajam, Daba Garden, Visakhapatnam.

Whereas the plaintiff filed suit for partition of the plaint schedule property The Honourable court order fresh summons to the 7th defendant. Whereas the suit summons addressed to the 7th defendant in the above suit could not be served as last known address and the summons could not be served. Whereas the Honorable court ordered suit summons to the 7th defendant by substituted service by way of publication. You, are hereby called upon to appear in person before this **Honourable Court Eluru on 23-01-2023 at 10:30 A.M.** and state your objections if any. Lest the Suit will be decided exparte.

(As per orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.
Eluru, 14-01-2023.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : ELURU
I.A.NO.352/2021, O.S.NO.370/2014

Between:
Pilli Madhusudhana Rao[DIED]
Pilli jayaprada Devi & others
...PETITIONER/ PROPOSER PARTIES
VS
Pilli Koteswara Rao & others
...RESPONDENTS/ DEFENDANTS

NOTICE

7th RESPONDENT:
7) Pilli Sudharshan alias Suman, S/o. Rama Cahndra Rao, C/o.Pilli Nirmala, Old Age Home, Premasamajam, Daba Garden, Visakhapatnam.

Whereas the sole plaintiff died and that the petitioners/proposed parties filed a petition to implead them as plaintiffs 2 to 5 in the suit. The Honorable court order fresh notice to the 7th respondent. Whereas the notice addressed to the 7th respondent in the above petition could not be served as last known address and the notice could not be served. Whereas the Honorable court ordered notice to the 7th respondent by substituted service by way of publication. You, are hereby called upon to appear in person before this **Honourable Court Eluru on 23-01-2023 at 10:30 A.M.** and state your objections if any. Lest the petition will be decided ex-parte.

(As per orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Advocate, Eluru.
Eluru, 14-01-2023.

ఎండోమెంట్ నోటీసుల దగ్ధం

ఎండోమెంట్ నోటీసులను దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

ప్రజాశక్తి - కలెక్టరేట్

జగదాంబ జంక్షన్ సమీపంలోని ఎల్లమ్మ తోట పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇటీవల ఎండోమెంట్ వారు ఇచ్చిన నోటీసులను భోగి మంటల్లో దగ్ధం చేసి శనివారం నిరసన తెలిపారు. ఎల్లమ్మతోట పరిసర ప్రాంతాల్లో తరతరాల నుంచి నివసిస్తున్న వారందరికీ ఎండోమెంట్ డిపార్టుమెంట్ వారు నోటీసులు పంపించడంతో వారు ఆందోళనకు దిగారు. ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొనడంతో బాధితులంతా సిపిఎం నాయకులు వై.రాజు నాయకత్వంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జగదాంబ జోన్ నాయకులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ ఎల్లమ్మతోట ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు ఎల్లమ్మ దేవతను ఇలవేల్పుగా కొలుచుకుంటూ, తరతరాల నుంచి ఇక్కడే జీవిస్తున్నారన్నారు. వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించి ఇలవేల్పుకు ప్రజలను దూరం చేయడం అన్యాయమన్నారు. వార్డు కార్పొరేటర్, నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌లు ఈ సమస్యను సిఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెవిపి.చంద్రమౌళి, రామారావు, ఎల్లమ్మ ఆలయ పూజారి, స్థానికులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి -అనకాపల్లి : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 22న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలబాలికల జట్లు వివరాలను సెలక్షన్ కమిటీ చైర్మన్ తవిటయ్య, ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి కేవిన్స్ సత్యనారాయణ శనివారం ప్రకటించారు. బాలుర జట్టుకు విజయనగరం జిల్లాకు చెందిన కే చంద్రమౌళి, డి ధనుష్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా నుంచి బి సిద్ధార్థ, ఎల్ రాజు, విశాఖపట్నం జిల్లా నుంచి కే రామకృష్ణ, జె సంతోష్ కుమార్, కే తరుణ్ శ్రీదేవ్, అనంతపురం జిల్లాకు చెందిన డి వేణు చరణ్ ఎంపికయ్యారు. బాలికల జట్టులో అనంతపురం జిల్లాకు చెందిన జి అమృత, బి రజిని, జి సుప్రియ, నెల్లూరు జిల్లాకు చెందిన పి సౌమ్య, చిత్తూరు జిల్లాకు చెందిన సి.కావ్య, విజయనగరం జిల్లాకు చెందిన పిరత్నకుమారి, ఆర్ దేవి, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఏ అరుణ సాయి ఎంపికయ్యారు. జట్టు కోచ్‌లుగా పి తవిటయ్య, జి రాజు, మేనేజర్‌గా పి రమణ రావు వ్యవహరించనున్నారు.

ప్రథమ బహుమతి అందుకుంటున్న హేమంత్

అంతర జిల్లాల చదరంగం పోటీలు

ప్రజాశక్తి-చోడవరం : సాకేత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర జిల్లా చదరంగం పోటీలు స్థానిక ప్రేమ సమాజంలో శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరిగాయి. స్థానిక ఆడమ్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న హేమంత్‌కి ప్రథమ బహుమతి లభించింది. మరికొందరు బహుమతులు దకించుకునారు. అనంతరం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్ నరేష్, ఆర్క్ ప్రసాద్, ప్రేమ సమాజం రాజు, తిరుపతిరావు, విశ్వనాథం, పాల్గొన్నారు.

దట్టంగా పొగ మంచు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పొగ మంచు దట్టంగా కమ్ముకోవడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఉదయం 9 గంటల వరకు పొగ మంచు వీడడంలేదు. పొగ మంచుతో రోడ్లు మొత్తం ఏమాత్రం కనిపించకుండా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎదురెదురుగా వాహనాలు సైతం కనిపించనంతగా పొగ మంచు కురిసింది. దీంతో లైట్లు వేసుకొని వాహనాలను రాకపోకలు సాగించారు. ఉదయం ఎనిమిది గంటలైనా భానుడు కనిపించలేదు. దట్టంగా కురిసిన పొగ మంచు కనువిందు చేయడంతో ప్రకృతి ప్రేమికులు మాత్రం దీనిని ఆస్వాదించారు.

పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని పేరంటాల పాలెంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉగ్గిన గంగునాయుడు సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు చీరలు, దుప్పట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉగ్గిన రమణమూర్తి, అధ్యక్షుడు కలగా సోమేశ్వరరావు, టిడిపి నాయకులు కాయల మురళి, వేగి గోపికృష్ణ, షేక్ బాబు, చిదిరెడ్డి శ్రీనివాసరావు, తాకాశి కృష్ణ, కొత్తపల్లి ఎమ్‌పిటిసి బుదిరెడ్డి అప్పడు, మాజీ సర్పంచ్ బుదిరెడ్డి గంగయ్య, కర్రి దుర్గి నాయుడు, నైనంశెట్టి రమణారావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపిపి పొండ్రంకి శ్రీను

ప్రజాశక్తి-ఆనందపురం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గిడిజాల పంచాయితీ పరిధి దిబ్బడి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పొండ్రంకి శ్రీను శనివారం ప్రారంభించారు. శ్రీను తన సొంత నిధులు లక్షా 50వేల రూపాయలతో క్రీడా మైదానాన్ని తయారు చేసి అందులో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీలు ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు కోరాడ ముసలి నాయుడు, సర్పంచ్ శినగం అప్పలరాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు

భీమునిపట్నం : మండలంలోని అమనాం గ్రామంలో శనివారం జెపిఎల్ క్రికెట్ 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో 4 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను టిడిపి అమనాం పంచాయితీ అధ్యక్షులు సిహెచ్.ఆదిరెడ్డి ప్రారంభించారు. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఎం రఘు రామి రెడ్డి, ఎస్ఎంఆర్ విక్టరీ సోల్జర్స్ జట్టు కెప్టెన్ అప్పల రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు శివ కుమార్, రాము తదితరులు పాల్గొన్నారు

చోడవరం : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని అంబేరిపురం గ్రామంలో క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించారు. అంబేద్కర్ కాలనీ క్రికెట్ టీంలు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు సారధ్యంలో మాజీ ఎంపీటీసీ నడిపూరి దేముడు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూతి కోటేశ్వరరావు, గోవాడ హైస్కూల్ హెచ్ఎం నందికోళ్ల అర్జునరావు, నరసింగరావు, టీం లీడర్స్ పాల్గొన్నారు. 80 మంది క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే రాజు టీ షర్ట్‌లు అందచేశారు.

అమనాంలో పోటీకి సిద్ధమైన క్రీడాకారులు

వేడుకగా గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణం

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది గిరిజాంబ గిరిపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు పవన్ కుమార్, శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా స్వామి దర్శనానికి వేకువజామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, దొండా శ్రీరామ్ కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు.

రచ్చబండ ప్రారంభం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : స్థానిక సందీశ్వర కళ ప్రాంగణం ఆవరణలో శ్రీచక్ర, జోషిత పాల్లి ట్రిక్స్ యజమాని ఆడారి అప్పలనాయుడు సరికొత్త హంగులతో నిర్మించిన రచ్చబండను శనివారం ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం అప్పలనాయుడు, యశోద దంపతులు పేదలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీసీఎస్ అధ్యక్షులు మళ్ల సంజీవరావు, ఉప సర్పంచ్ పెంట కోట సత్యనారాయణ, ఎంపిటిసి సూరిశెట్టి రాము, కాంగ్రేగుల జగ్గారావు, సూరిశెట్టి కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రికెట్ బ్యాట్లు పంపిణీ

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీ శివారు బొట్టవానిపాలెం గ్రామంలో యువతకు క్రికెట్ బ్యాట్లను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా ఆర్థిక సహాయంతో శనివారం పంపిణీ చేశారు. మాజీ ఎంపిటిసి సారిపల్లి జోగినాయుడు, ఉప సర్పంచ్ కావలి అప్పలరాజు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వియ్యపు చిన్నా, సాలపు రమణ, బొట్ట నూకరాజు, కారుకొండ నరేష్, కారుకొండ పూర్ణా, కారుకొండ మహేష్, మొల్లి బాలాజీ, పిల్లా పరమేష్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కోడి పందేల శిబిరంపై దాడి

- ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని కచ్చర్లపాలెం గ్రామ శివారులో బహిరంగ ప్రదేశంలో కోడిపందాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఐ ఎ.ఆదినారాయణ రెడ్డి తన సిబ్బందితో శనివారం దాడి చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుండి రూ.590 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని బంగారయ్యపేట గ్రామంలో బహిరంగ ప్రదేశంలో జూదం ఆట జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందిన మేరకు కసింకోట ఎస్ఐ ఏ ఆదినారాయణ రెడ్డి శనివారం దాడి చేసి ముగ్గురు జూదరులు అరెస్ట్ చేశారు. వారు వద్ద నుండి రూ.1410 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు.

26న విశాఖలో గిడుగు రుద్రరాజు పాదయాత్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను గడపగడపకూ తెలియజేసేందుకు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఈ నెల 26న విశాఖ నగరంలో పాదయాత్ర చేపట్టనున్నారని కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాకేష్ రెడ్డి తెలిపారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు గొంపా గోవిందరాజు అధ్యక్షతన శుక్రవారం పార్టీ జిల్లా నాయకుల సమావేశం జరిగింది. అనంతరం రాకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రుద్రరాజు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి చేసిన ద్రోహం పట్ల ప్రజలకు గడపగడపకు వివరిస్తామని చెప్పారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు, తదితర అంశాల పట్ల కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బిజెపి, వైసిపిలు చేస్తున్న లక్షల కోట్ల అప్పులతో ప్రజలపై భారాలు పడుతున్నాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నగర నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, తోట వాసుదేవరావు, మూలె వెంకటరావు, బమ్మిడి గంగాధర్, గుత్తుల శ్రీనివాస్ సోడదాసి సుధాకర్, హైదర్ ఆలీ సింకా పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ప్రజాశక్తి - గాజువాక : వడ్లపూడి కాలనీలోని దుగ్గపువానిపాలెంలో కొలువైన శ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి గుడిలో ప్రతి ఏటా భోగి రోజు నిర్వహించే చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈసారీ కొనసాగించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 600 మందికి శనివారం చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సరికన దానయ్య, డివి.అప్పారావు, బి.అప్పలసత్యం, ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, బొడ్డ సన్యాసిరావు, మార్పు శేషు, దాక సత్తిబాబు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్ద పీట

దేవరాపల్లి : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలు అచియ్యపాలెం, పందురుపాలెం, చిప్పడపాలెం, సంజీవపురంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సంజీవపురంలో భోగి మంటలు వెలిగించి ప్రజలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అచ్యుయ్యపాలెంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. పలువురికి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జెడ్పిటిసి కర్రి సత్యం, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, పాల్గొన్నారు.

76వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి-రాంబిల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కొరుతూ ఎన్ఎఓబి నిర్వాసితులు మండలంలోని వాడనర్సాపురం గ్రామం వద్ద నేవీ గేట్ ముందు నిర్వహిస్తున్న ఆందోళన గురువారం నాటికి 76వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు మాట్లాడుతూ 76 రోజులుగా నిర్వాసితులు ఆందోళన చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ ప్యాకేజీలు ఇవ్వాలని, జెట్టీ నిర్మాణం చేయాలని, అంత వరకు ఆధార్ కార్డు ఆధారంగా నేవీ గేట్ గుండా చేపల వేటకు అనుమతించాలని కోరారు. 8 గ్రామాల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి చెదలు

రికార్డులు, ఫర్నీచర్ భద్రతపై సిబ్బంది ఆందోళన

చెదలు పడుతున్న తహశీల్దార్ కార్యాలయం గోడలు

ప్రజాశక్తి –కోటవురట్ల : మండలంలోని తహశీల్దార్ కార్యాలయ గోడలకు చెదలు పడుతున్నాయి దాదాపు 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనానికి ఇటీవల రెండు మూడేళ్ల క్రితం లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టారు.కార్యాలయానికి రంగులు టైల్స్ వేయించారు. అయితే కార్యాలయ గోడలకు చెదలు పడుతుండడంతో సిబ్బంది సహా మండల వాసులు ఆందోళన చేస్తున్నారు, విలువైన రికార్డులు కార్యాలయంలో ఉండడంతో ఎక్కడ దెబ్బతింటాయోనని అధికారులు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా వర్షాకాలంలో కార్యాలయ భవనం లోపల కారిపోతుండడంతో విధుల నిర్వహణకు అధికారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. అంతేకాక కార్యాలయంలోని రికార్డులకు రక్షణలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెదల నివారణకు చర్యలతోపాటు, మరమ్మతులు చేపట్టాలని కోరుకుంటున్నారు.

ఘనంగా ఆహార గిడ్డంగుల దినోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 'ఆహారాన్ని ఆదా చేయండి – ఆకలితో ఎవరూ బాధ పడకుండా చూడండి' అని గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపక కార్యదర్శి జెవి.రత్నం పిలుపునిచ్చారు. భారత ఆహార గిడ్డంగుల దినోత్సవ వేడుకలను జ్ఞానాపురంలో శనివారం నిర్వహించారు. తొలుత పండ్ల జాతి మొక్కలు నాటారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా 2018 లెక్కల ప్రకారం ఆకలి, ఆకలి ఆధారిత జబ్బులతో 90 లక్షల మందికిపైగా మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రశాంత్ రంజన్ బెహరా, గిరీష్ జక్కా పాల్గొన్నారు.

జలకళ.. వెలవెల..

- బోర్లు వేసినా, బిగించని మోటార్లు
- పత్తా లేని విద్యుత్ సౌకర్యం కల్పన
- కౌగుంట రైతుల ఆందోళన
- స్పందించని అధికారులు
- ప్రకటనకే పరిమితమైన జలసిరి

ప్రజాశక్తి- రావికమతం : మండలంలో కవగుంట గ్రామంలో వైఎస్ఆర్ జలకళ పథకం వెలవెలబోతోంది. ఈ పథకం ద్వారా రైతులు పొలాల్లో బోరు పాయింట్లు వేసినప్పటికీ, మోటార్లు బిగించిక, విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో నేడవి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. బోర్లు వేసి సంవత్సరం కావస్తున్నా వాటికి మోటార్లు బిగింపుపై ప్రభుత్వం, అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రైతులకు వ్యవసాయ బోర్లు అవసరమని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ జలకళ పేరుతో నియోజకవర్గాల వారీగా బోర్లను తవ్వించింది.ప్రత్యేకంగా బోరు డ్రిల్లింగ్ వాహనాలను ఆయా గ్రామాలకు పంపించి బోరు పాయింట్లు తీయించినా, తర్వాత పనుల్లో ఇసుమంతైనా పురోగతి లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ ఉపాధి హామీ పథకం నిధులతో బోర్లను ఉచితంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అట్టహాసంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన రైతులు వీపు అప్పారావు, సమాల వరహాలదొర,

జలకళ పథకం కింద తవ్విన బోరు పాయింట్ చూపుతున్న రైతులు

కోన అప్పలకొండ, పచ్చికోర లక్ష్మి , వెచ్చం చిననాగరాజులకు చెందిన వ్యవసాయ పొలాలలో బోర్లను ఇటీవల తవ్వించారు. అయితే నేటికి వాటికి విద్యుత్ సదుపాయం, మోటార్ల బిగింపు చేయాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వపరంగా అటువంటి చర్యలు చేపట్టడంలో జాప్యంపై రైతులు అసహనానికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

మిరపకు మంచు దెబ్బ

సస్యరక్షణ చర్యలు చేపడుతున్న రైతు

- ముడుచుకుపోతున్న మొక్కలు
- అందని సస్యరక్షణ సూచనలు

ప్రజాశక్తి-పద్మనాభం : ప్రస్తుతం వారం రోజులుగా కురుస్తున్న మంచు కారణంగా మిరప తోటలకు శాపంగా మారిందిని మిరపరైతులు ఆందోళన చెందుచున్నారు. కురిసిన మంచు వల్ల మిరప మొక్కలు ఎదుగుదల లేక, ఆకులు ముడత పడి డీలాగా కనిపిస్తున్నాయని రైతులు అంటున్నారు. మండలంలో ప్రధానంగా రెడ్డిపల్లి, కోరాడ, గెద్దపేట, బి ఆర్ తాళ్లవలస, ఐనాడ, బోత్సపేట, బుడ్డివలస, చిన్నాపురం, అనంతవరం, కోవ్వాడ గంధవరం తదితర గ్రామాల్లో ఎక్కవ శాతం రైతులు మిరపపంటను సాగుచేసి, పచ్చి మిరపకాయలను మార్కెట్లకు తీసుకెళ్లి అమ్ముకుంటారు. ఇదే ఉపాధిగా ఆయా గ్రామాల రైతులు ఈ పంటపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు.

ప్రస్తుతం రెండు అడుగుల ఎత్తు పెరిగిన మిరపపైర్లు మంచు దెబ్బకు ఆకులు ముడత పడి ఎదుగుదల నిలిచి పోయిందని రైతులు వాపోతున్నారు. దీని నివారణకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో తల్లడిల్లుతున్నారు. మిరపపైర్లు సస్యరక్షణకు సూచనలు చేసేందుకు అటు ఉద్యానవన శాఖాధికారులు గానీ, వ్యవసాయశాఖ అధికారులుగానీ అందుబాటులో లేకపోవడంతో నేరుగా పురుగు మందుల దుకాణాలకు వెళ్లి, అక్కడి వ్యాపారాలు సూచనల మేరకు రసాయన మందులను తెచ్చి పైర్ల సస్యరక్షణకు వాడుతున్నామని అంటు న్నారు ఇదే సమయంలో వ్యాపా రులు నిల్ల వుంచిన పురుగుమందుల డబ్బాలను ముట్టజెపుతూ, కొత్తరకంగా

మంచుకు ముడుచుకుపోయిన మిరప మొక్క

తమను మోసపుచ్చుతున్నారని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు.

పైర్లను కాపాడుకునేందుకు ఏం చేయాలో పాలుపోక తల్లడిల్లుతున్నారు. రైతులకు బాసటగా ఉండేందుకు ప్రస్తుతప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినా ఆర్భాటమే తప్ప, అక్కడి నుంచి రైతులుకు అవసరమైన సలహాలు, సూచనలు అవసర మైన సమయంలో అందే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా మంచు దెబ్బకు ముడుచుకుపోతున్న మిరపపైర్లకు అవసరమైన సస్యరక్షణ చర్యలకు సూచనలు చేసి పైర్లను రక్షించాలని మిరప రైతులు వేడుకుంటున్నారు.

అసౌకర్యాలతో అవస్థలు!

కనీస సదుపాయాలు లేని భీమిలి పెదబజారు మార్కెట్

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పెద బజారులోని పురాతన మార్కెట్ కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక కూనరిల్లుతోంది. భీమిలి, ఆనందపురం మండలాలకు చెందిన పలువురు కూరగాయల రైతులు, వ్యాపారులు ఇక్కడి మార్కెట్లో కూరగాయలను అమ్ముతుం టారు. ఈ తరహా వ్యాపారులు సుమారు 40 మంది వరకూ ఉంటారు. వీరితోపాటు 25 మంది వరకూ ఎండు, పచ్చి చేపలు అమ్మేవారు, మరో ఇరవై మాంసం దుకాణాలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఆయా వ్యాపారులు కూరగాయలు, చేపలు, మాంసం అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు.

మౌలిక సదుపాయాలు కరువు..

ఇక్కడి మార్కెట్లో మౌలిక సదుపాయాలు కరువనే చెప్పాలి. అరకొరగా విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం ఉన్నట్లు స్థానిక వ్యాపారులు తెలిపారు. రన్నింగ్ వాటర్ సదుపాయం లేకనే మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా నిర్మించిన మరుగుదొడ్లు అనివార్యంగా నిరుపయోగంగా ఉన్నాయి.

కానరాని శుభ్రత..

మార్కెట్లో పరిశుభ్రత లేక పోవడంతో చాలా ఇబ్బందిగా ఉందని చేపలు, కూరగాయలు అమ్మే వ్యాపారులు వాపోయారు. చెత్త, చెదారం, చేపలు, మాంసం వ్యర్థాలు పడేయడంతో దుర్వాసన భరించలేక ఇబ్బంది పడుతున్నట్లు అటు వ్యాపారులు, ఇటు వినియోగ దారులు చెబుతున్నారు.

సమస్యలు పట్టించుకోవడం లేదు

మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎన్ని దఫాలుగా జివిఎంసి అధికారులకు చెబుతున్నప్పటికీ, ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు.

- ఎల్ అప్పయ్యమ్మ,
కూరగాయల వ్యాపారి

సదుపాయాలు కల్పించాలి

మార్కెట్లో పాతికేళ్లగా కూరగాయల వ్యాపారం చేస్తున్నాను. తాగునీటి సదుపాయం,, మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేవు. సదుపాయాలు కల్పించాలి

- ఎం.సత్యవతి,
కూరగాయల వ్యాపారి

సమస్యలతో సతమతం

- అరకొరగానే కూరగాయల లభ్యత
- ఇరవై ఏళ్లు దాటినా ఇంకా వీడని బాలారిష్టాలు
- సమస్యలతో కొనుగోలుదారులు, రైతుల అవస్థలు
- ఇదీ మధురవాడ రైతుబజారు దుస్థితి

రైతుబజార్లో నేలపైనే ఆరుబయట కూరగాయల విక్రయం

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడలో రైతుబజారు ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా బాలారిష్టాలు వీడలేదు. నేటికీ పూర్తిస్థాయిలో ఇది వినియోగంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. నోటీస్‌బోర్డులో కూరగాయల జాబితా చాంతాడంత ఉన్నా, అందులో నాలుగోవంతైనా దొరకని పరిస్థితి. మరోవైపు నేటికీ ఈ రైతుబజారులో సమస్యలు వెంటాడుతున్నా, వాటిని పరిష్కరించడంలో అధికారులు మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారో అంతుపట్టడం లేదని స్థానికులు, వినియోగదారులు అంటున్నారు. రైతుబజారులోని 84స్టాళ్లను 105మంది రైతులకు కేటాయించినప్పటికీ, వారికి కనీస సౌకర్యాలు అందుబాటులో లేని పరిస్థితి ఉంది. నగరంలోని అన్ని రైతుబజార్లతోపాటే మధురవాడలోనూ ఒకటి ఏర్పాటు చేసినప్పటికీ, దీన్ని అభివృద్ధి చేయడంలోనూ, నగర వాసుల కూరగాయల అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దడంలో అధికారులు విఫమయ్యారనే చెప్పాలి. ఈ రైతుబజారుకు ఆనందపురం, పద్మనాభం, అరకు తదితర ప్రాంతాల నుంచి రైతులు తాము పండించిన కూరగాయలను విక్రయానికి తెస్తారు. ఈ ప్రాంతంలో ఉన్న దాదాపు మూడు లక్షలమంది జనాభాకు తగ్గట్టుగానే రైతు బజారులోని నోటీస్ బోర్డులో కూరగాయల లిస్ట్ పెద్దదే ఉంటుంది. అయితేబోర్డులో పేర్కొన్న కూరగాయలేవీ దుకాణాల్లో మచ్చుకైనా కానరావు.

ఇవీ సమస్యలు..

మరోవైపు ఈ రైతుబజారులో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. చినుకు పడితే బజారంతా బురదమయమే. గోతులు కూడా పడి వినియోగదా రులు అవస్థలు పడుతున్నారు. బజారు వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజారులో ఉన్న సిసి కెమెరాలు పనిచేయకపోవడంతో వినియెగదారులతో పాటు సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు. రైతుబజారులో ఉల్లి, టమోటా, బంగాళాదుంపలకు ఒకే కౌంటర్ ఉంది. వీటికి అదనపు కౌంటరు ఏర్పాటు చేస్తే వినియోగదారులకు సౌలభ్యంగా ఉంటుంది. పేరుకే 84స్టాళ్లు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతవాసులకు పూర్తిస్థాయి కూరగాయలు అందని పరిస్థితి ఉంది. అదీ ఒక్క పూటకే పరిమితం కావడం వల్ల ప్రయోజనం లేకుండా పోతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి, రైతుబజారులోని సమస్యలను పరిష్కరించి, ఆధునికీకరించడం ద్వారా మెరుగైన సేవలను వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు

రైతుబజార్లోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. మరుగుదొడ్లు, అదనపు స్టాల్స్ కోసం ప్రతిపాదనలు పంపాం. స్టాల్స్ కొరత కారణంగా లాటరీ ప్రకారమే దుకాణాలు కేటాయిస్తున్నాం.

పి.జగదీష్, రైతుబజారు ఎస్టేట్ అధికారి

అనకాపల్లిలో భోగి మంట వద్ద సేవ్ వైజాగ్ స్టీల్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

భోగి మంటల సాక్షిగా..

ఉక్కు ప్రతిజ్ఞ

మునగపాక రూరల్ : విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిరసిస్తూ, సేవ్ స్టీల్ ప్లాంట్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ శనివారం మునగపాకలో భోగిమంటల వద్ద సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం భోగి మంటల వద్ద విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ బ్యానర్లు ప్రదర్శించి స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు ఎ.బాలకృష్ణ, ఆళ్ల మహేశ్వరరావు, టెక్కలి జగ్గారావు, కాండ్రేగుల రాము, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, శంకర్రావు, ఎస్ బ్రహ్మాజీ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనకాపల్లి : కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. పీల వెంకట రెడ్డి నాయుడు వీధిలో శనివారం ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పీలా రాముడు, మళ్ల శ్రీనివాసరావు, పెంటకోట శ్రీనివాసరావు, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి బుగిడి నూక అప్పారావు, పీల గణేష్, పెంటకోట శివరామ, విల్లూరి హరి, కాండ్రేగుల శరవన్, ధీరత్, జగ్గప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ ఫార్మ సిటీలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, నాయకులు కె.అప్పలరాజు, కే.రమణ, పి శేషు, సత్తిబాబు, రమణ, ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిఎం.పాలెం : సీఐటీయూ మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యాన కొమ్మది గ్రామంలో బోగి మంట వేసి అందులో ప్రతి మనిషి ఒక్కో కట్టే వేసి నిరసన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టే నిర్ణయాన్ని బోగి మంటల్లో వేసి, విశాఖ ఉక్కును రక్షించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డి.అప్పలరాజు, ఎం ఆదిలక్ష్మి, పి సన్యాసి రావు, ఎస్ బంగార్రాజు, ఎస్ రాము, యు తాతారావు పాల్గొన్నారు.

భోగి మంటల్లో ప్రజా వ్యతిరేక జిఓలు దగ్ధం

తగరపువలస : సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ప్రజా వ్యతిరేక జిఓలను భోగి మంటల్లో దగ్ధం చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ భీమిలి జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్ లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.అప్పల నాయుడు, భాగం లక్ష్మి, సోమి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

డివైఎఫ్ఐ ఆధ్వర్యాన

కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ డాబా గార్డెన్స్‌లోని కృష్ణా గార్డెన్స్‌లో శనివారం డివైఎఫ్ఐ నేత కె.గణేష్ కుమార్ ఆధ్వర్యాన భోగిమంట వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి మాట్లాడారు. ఎం.సుబ్బారావు, రామారావు, వై.రాజు పాల్గొన్నారు.

గాజువాక : స్వతంత్ర నగర్, దుర్గానగర్, దశమకొండ, రామచంద్ర నగర్, అక్కిరెడ్డిపాలెం, అప్పన్న కాలనీ, భానోజీ తోట ఏరియాల్లో ఉక్కు నినాదం మార్మోగింది. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, సిఐటియు కార్యదర్శి ఎ.లోకేష్, అధ్యక్షులు డి. రమణ, నాయకులు పి.నర్సింగరావు, కటారి నాగేశ్వరరావు, కటారి అప్పారావు, డి.అప్పారావు మహిళా సంఘం నాయకులు జి.లక్ష్మి, డి.రమణమ్మ, వై.అరుణ, వై.రమేష్, వై.వెంకటలక్ష్మి, పి.జ్యోతి, సత్తిబాబు పాల్గొన్నారు.

గాజువాకలో ఉక్కు జెండాలతో..

తోకాడ సమైక్య అపార్టుమెంట్ వద్ద..

తోకాడలోని సమైక్య అపార్టు మెంట్ వద్ద భోగి మంట వేసి 'సేవ్ వైజాగ్ స్టీల్' పేరిట కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటీకరణ భూతం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జిఒ నెంబర్ 1 కాపీలను భోగి మంటలో దహనం చేశారు. కార్యక్రమంలో సమైక్య అపార్టుమెంట్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, సెక్రటరీ తవిటయ్య, వైస్ ప్రెసిడెంట్ తౌడన్న, కమిటీ సభ్యులు చిన్నంనాయుడు, శ్రీనివాస్ చౌదరి, సన్యాసయ్య, శంకరరావు, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తగరపువలసలో..

మునగపాకలో..

తోకాడ సమైక్య అపార్టుమెంట్ ప్రాంగణంలో..

రాజధాని రాజకీయంలో కొత్త కోణం..!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ఒపీనియన్స్ ఛేంజ్ చేయకపోతే పొలిటీషియన్ కాలేడు' - కన్యాశుల్కంలో గిరీశం అన్న మాటలకు అద్దం పట్టేలా విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధిపైనా, రాజధాని అంశంపైనా పూటకో మాట.. రోజుకో వ్యాఖ్యానంతో ఈ ప్రాంత నేతలు నాటకాన్ని రక్తి కట్టిస్తున్నారనడంలో ఎలాంటి సందేహమూ లేదు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల బిల్లును తెచ్చి అందులో విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు ప్రకటనలు గుప్పించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పార్టీ నేతల మాటలు చూస్తే 'ప్రత్యేక రాష్ట్రం ఉత్తరాంధ్ర కేంద్రం' అంటూ వల్లె వేస్తున్న వైనం ఈ ప్రాంత ప్రజల్లో తాజాగా చర్చనీయాంశమైంది. ఇదో డైవర్షన్ రాజకీయం అనడంలో ఎలాంటి సందేహమూ లేదు. విశాఖ రాజధానిపై మూడేళ్లుగా ఉగాది...ఉగాది అంటూ ఉగాది పచ్చడిలా ఊరిస్తూ... తాజాగా ఒక్కసారిగా ఉత్తరాంధ్ర రాష్ట్రం వైపు ఎందుకు తిప్పారు ? అన్న ప్రశ్నలు సహజంగా ఉద్భవిస్తున్నాయి. విశాఖను రాజధాని చేయాలన్న వైసిపి సంకల్పం అటకెక్కుతున్న పరిస్థితుల్లో ఉత్తరాంధ్రను రాష్ట్రం చేయాలన్న వ్యాఖ్యలు ఉత్తరాంధ్రకు చెందిన మంత్రి ధర్మాన ప్రసాదరావు నోటి నుంచి రావడం.. ఆ పార్టీ నేతలు పలువురు పలు విధాలుగా సమర్థించడం చూస్తే ప్రజానీకాన్ని గందరగోళపరిచి ఏదో రాజకీయ లబ్ధి పొందడానికే అన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. వైసిపి నేత ధర్మాన నుంచి వచ్చిన ఈ స్టేట్‌మెంట్ ఆయనదేనా ? ప్రభుత్వ పెద్దలే చెప్పించారా ? అంటూ విపక్షాలు ఎద్దేవా చేస్తున్నాయి. వాస్తవానికి ఆయన నోట నుంచే

వచ్చినా.. వేరొకరు చెప్పించినా వాస్తవ ప్రజా సమస్యలను ఏ కోశానా పరిష్కరించకుండా ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు ఆస్కారమిచ్చే వ్యవహారం నడపడం చూస్తే ఉత్తరాంధ్ర, విశాఖ ప్రాంత అభివృద్ధి అజెండా నుంచి దృష్టి మళ్లించడం కాదా ?.

ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేకుండా రాష్ట్రంపై చర్చా?

ఉత్తరాంధ్రను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళిక ప్రభుత్వం వద్ద ఉందా ?.. ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై ఎలాంటి నివేదికను రూపొందించారు ? గతంలో ఉన్న నివేదికను అమలు చేయడానికి చేసిన కృషి ఏమిటి? ఏలేరు నీటిని విశాఖకు రప్పించే ప్రయత్నాలు ఎంత వరకూ వచ్చాయి ? ఈ ప్రాంతంలోని వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ గ్రామీణ ప్రాంతాలకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన నిధులెన్ని ? కేంద్రం నుంచి దెబ్బలాడి సాధించిన ప్రత్యేక నిధులేమైనా ఉన్నాయా ? విశాఖ నగరాభివృద్ధికి కీలకమైన స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై ఎందుకు వైసిపి మీనమేషాలు లెక్కిస్తోంది. కార్మిక పోరాటానికి మద్దతుగా ఏ మేరకు అధికార పార్టీ నిలబడింది? అఖిలపక్షాన్ని ప్రధాని మోడీ వద్దకు తీసుకెళ్లాలన్న సిపిఎం, ఇతర వామపక్షాలు, తెలుగుదేశం పార్టీ చేస్తున్న డిమాండ్‌పై ఎందుకు స్పందించడం లేదు ? వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రం ప్రైవేటీకరించేందుకు ముందుకెళ్తుంటే వైసిపి ఏమైనా అడ్డుకునే ప్రయత్నాలు చేసిందా ? ఈ తరహా అభివృద్ధికి సంబంధించిన ప్రశ్నలను ఈ ప్రాంత ప్రజానీకం వేస్తున్నారన్న విషయాలను అధికారంలో ఉన్న వైసిపి నేతలు మరిచి రాజకీయ వ్యాఖ్యానాలకు దిగడంలో ఆంతర్యం ఏమిటి ?. ప్రజలను గందరగోళ పరిచి అసలు సమస్యలను మరిచేలా చేయడానికే ఈ డైవర్షన్ రాజకీయలు అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సౌజన్య తదితరులు

వంద మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణానికి చెందిన ప్రముఖ మామిడి పండ్ల ఎగుమతి వ్యాపారి కీర్తిశేషులు బుద్ద చిన్న సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన తనయుడు బుద్ద రాజేష్ ఆధ్వర్యంలో 100 మంది పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. 81వ వార్డు కార్పొరేటర్ పీల సౌజన్య రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో బొడ్డేడ వెంకటరావు, పి రాముడు, దాడి రాము, పీల హరి, బుద్ద మోహన్, బుద్ద జగదీష్, పెంటకోట పూర్ణ, పిన్నింటి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

బట్టల పంపిణీ

అనకాపల్లి : ప్రముఖ చలనచిత్ర నటుడు శోభన్ బాబు 86వ జయంతి సందర్భంగా శనివారం సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వల్ల నాగభూషణం ఆధ్వర్యంలో పేదలకు బట్టలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి సత్యనారాయణ, విస్సకోట నీలేష్ గుప్తా, అల్లాడ శ్రీనివాసరావు, ఆర్ మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణమోహన్, ఆర్ చంద్రరావు, రెడ్డి హేమంత్ కుమార్, నక్కిన శ్రీహర్ష పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న అప్పలనాయుడు తదితరులు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలో కింతాడ పంచాయతీ కొండ్రపువానిపాలెం గ్రామానికి చెందిన శ్రీరావాలమ్మ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ తరపున కన్నూరు సూర్యనారాయణ ముద్రించిన 2023 కేలండర్‌ను సత్యసాయి సేవా సంస్థల సేవాదళ్ జిల్లా సమన్వయకర్త కశిరెడ్డి అప్పలనాయుడు, శ్రీసత్య సాయిభజన మండళ్ల మండల ఇన్‌ఛార్జి కన్నూరు అప్పలనాయుడు శనివారం ఆవిష్కరించారు. అనంతరం కన్నూరు సూర్యనారాయణ భవన నిర్మాణ కార్మికులకు కేలండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరావాలమ్మ తాపీ మేస్త్రీల సంఘం ప్రతినిధులు కశిరెడ్డి అప్పారావు, బండారు ఈశ్వరరావు, అచ్చింనాయుడు, చుక్క దేముళ్లు, బండారు రమణ, ఎం.అప్పారావు, కొండ్రపు శ్రీను తదితర్లు పాల్గొన్నారు.

'సంక్రాంతి' సెట్టింగులు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో వైసిపి నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త బోకం శ్రీనివాసరావు తన సొంత నిధులతో శనివారం సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టిపడేలా సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. తన ఇంటి ముందు ఉన్న విశాలమైన ఖాళీ స్థలంలో వివిధ రకాల కళా రూపాలను ప్రదర్శించారు. గంగిరెద్దు ప్రదర్శన, హరిదాసుల సంకీర్తనలు, గోమాతలు, సంప్రదాయ బద్ధమైన భోజమంటలు, గ్రామీణ పూరిల్లు, రంగులను దిద్దిన ముగ్గులు ఏర్పాటు చేశారు. నాటి ఈ సంప్రదాయ కళా రూపాలు చూడని నేటి తరం వారు వీటిని చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సోదరుడు, సర్పంచ్ బోకం స్వామి నాయుడు, మాజీ సర్పంచ్ బోకం అప్పల నాయుడు, ఉప సర్పంచ్ వనం దేముడుబాబు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సెట్టింగ్‌లు ఏర్పాటు చేసిన ప్రాంతంలో సంబరాల్లో పాల్గొన్న దృశ్యం

పివి.రమణకు ఘన నివాళి

రమణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మునగపాక రూరల్

మాజీ శాసనసభ్యులు, ఆర్‌ఇసిఎస్ మాజీ చైర్మన్ కీర్తిశేషులు పివి.రమణ 14వ వర్థంతి కార్యక్రమం మండల కేంద్రం మునగపాక రైతు బజార్ ఆవరణలో శనివారం జరిగింది. రైతు సంఘాల నాయకులు ఎ.బాలకృష్ణ, ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు నాయకులు శంకరరావు, వివి శ్రీనివాసరావు, ఎస్.బ్రహ్మాజీ తదితరులు పివి.రమణ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, సిఐటియు నాయకులు శంకర్రావు అభ్యుదయ భావాలకు, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం పివి.రమణ అని కొనియాడారు. పలు మార్లు ప్రజా ప్రతినిధిగా పనిచేసినా ఎటువంటి ఆస్తులు సంపాదించుకోకుండా రైతుల కోసం, ప్రజల కోసం ఎనలేని కృషి చేసి ఈ ప్రాంత ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాధించుకున్నారని తెలిపారు. పివి రమణ శాసనసభ్యులుగా ఉన్న కాలంలో సాగిన బెల్లం రైతుల ఉద్యమం రైతాంగానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. కమ్యూనిస్టు భావాలతో అణగారిన వర్గాల వారికి సేవ చేయాలనే దృక్పథంతో అలుపెరుగని పోరాటం చేశారని పేర్కొన్నారు. నేటి ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలు రైతులను ఆత్మహత్యలకు పురి గొలుపుతున్నాయని, ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే పీవీ రమణ ఆశయాలను ముందుకు తీసుకెళ్లినట్లు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టెక్కలి జగ్గారావు, కాంగ్రెసు రాము, పివి రమణ కుమారుడు పెంటకోట కృష్ణ, కుటుంబ సభ్యులు పెంటకోట ఆదినారాయణ, పివి రమణ అభిమాని టెక్కలి వీర కొండలరావు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి -రాంబిల్లి

సంక్రాంతి సందర్భంగా రాంబిల్లి పంచాయతీ యాతపేట గ్రామంలో ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 67 మంది మహిళలు సంక్రాంతి పండగ ఉట్టి పడేలా ముగ్గులు వేసి వేశారు. అనంతరం విజేతలకు, పోటీల్లో పాల్గొన్న వారందరికీ ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుపి మాణిక్యం, ఎస్.అరుణ, సిఐటియు నాయకులు జి.దేవుడు నాయుడు, సిహెచ్ గంగరాజు, డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్ శివాజీ, ఎన్ నారాయణరావు, గ్రామ పెద్దలు చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ధోని కాశీయా డివైఎఫ్ఐ నాయకుడు సహకారంతో ఈ బహుమతులు ఇచ్చారు. అనంతరం సేవ్ స్టీల్ ప్లాంట్, ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుందాం, బిజెపి ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని అని ముగ్గులు వెయ్యాలని ఆయా సంఘాల నాయకులు ప్రజలకు సూచించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

భీమునిపట్నం : భోగి పండుగ సందర్భంగా స్థానిక బీచ్ పైలాన్ వద్ద స్థానిక ప్రెస్ క్లబ్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి, స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్సాహంగా స్థానిక మహిళలు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ముత్తంశెట్టి మహేష్, గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖ రావు, గాడు అప్పల నాయుడు, వై.అనిల్ ప్రసాద్, కె.రామానాయుడు పాల్గొన్నారు.

16న తోటాడలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : సంక్రాంతి సంబరాలలో భాగంగా కనుమ పండుగను పురస్కరించుకొని ఈ నెల 16న సోమవారం సాయంత్రం తోటాడ జంక్షన్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యూత్ క్లబ్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16న సాయంత్రం 6.30 గంటలకు చందు మ్యూజికల్ క్రియేషన్స్ పోలమరశెట్టి చంద్రరావు బృందం వారిచే జానపద గీతాలు, అనంతరం 7.30 గంటలకు మునగపాక శ్రీలక్ష్మీ కళా యానియన్ వారిచే "రైతంటే" అనే సాంఘిక నాటిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కళాభిమానులు, కళాకారులు పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.

పవన్‌పై మంత్రి అమర్‌నాథ్ వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-అనకాపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కర్ రావు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మూడున్నర ఏళ్లలో అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి అమర్నాథ్ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అభివృద్ధిపై నెహ్రూచౌక్ జంక్షన్లో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. అమర్నాథ్ అవినీతి బాగోతం అందరికీ తెలిసిందేనన్నారు. పరిశ్రమల మంత్రిగా కనీసం తన సామాజిక వర్గ యువతకు ఉపాధి కల్పించలేని అసమర్థ మంత్రిగా అమర్నాథ్ నిలిచిపోతారన్నారు. పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేస్తే తమ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడే అడ్డుకొని ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు.

వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : నిరంకుశ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న దుర్మార్గాలపై గ్రామంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ, సీఎం జగన్ అస్తవ్యస్త పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శెరకాన సూర్యనారాయణ, కొరుప్రోలు రామలింగస్వామి, సోమిరెడ్డి గోవింద, పూడి సత్యారావు, పెంటకోట అప్పలనాయుడు, బండారు సింహాద్రప్పడు, పాశల కృష్ణ, బండారు శ్రీరామమూర్తి, గంధం జగ్గారావు, కొప్పాక కాసుబాబు, మలిరెడ్డి రాజునాయుడు, రాయివరపు సాంబమూర్తి, కిల్లి ఎర్రయమ్మ పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో రైతుకు రూ.లక్షల్లో బిల్లు

నోటీసు చూపుతున్న బాధిత రైతు

ప్రజాశక్తి -బుచ్చెయ్యపేట : విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఓ సన్నకారు రైతుకి రూ.లక్షల్లో బిల్లు వచ్చింది. మండలంలోని రాజాం గ్రామానికి చెందిన మరిసా అప్పలనాయుడు సుగర్ కేన్ క్రషింగ్‌కు రెండు విద్యుత్ కనెక్షన్లను గతంలో వేరే వ్యక్తుల నుండి కొనుగోలు చేశారు. కేటగిరి 3లో వీటికి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందించేది. విద్యుత్ శాఖ అధికారులు వీటి కేటగిరి మార్చేశారు. దీంతో సర్వీస్ నెంబరు 958కి రూ.2.61 లక్షలు, సర్వీస్ నెంబరు 1147కి రూ.86వేలు బిల్లు పంపారు. ఈ బిల్లును తక్షణమే కట్టాలని విద్యుత్ శాఖ అధికారులు అప్పలనాయుడుకు నోటీసులు పంపారు. అర్హత ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సదరు రైతు ఉచిత విద్యుత్తును కోల్పోయాడు. తాను వాడకపోయినా కేటగిరి మార్చేసి పాత బకాయిలన్నీ చెల్లించమంటున్నారని బాధిత రైతు అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దీనిపై తాను విద్యుత్ శాఖ అధికారులు సంప్రదించినా పట్టించుకోలేదన్నారు. విద్యుత్ అధికారులు బిల్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తుండడంతో అప్పలనాయుడు ఆందోళన చెందుతున్నాడు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతున్నాడు.

లోపాలను సరిచేయాలి

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వేలో క్షేత్రస్థాయి లోపాలను సరిచేయాలని రాష్ట్ర వీఆర్వోల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి ఈర్లే శ్రీరామ్మూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని పి.భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో సర్వేతో పాటు సెటిల్మెంట్ కూడా ఒకేసారి చేయాలన్నారు. గ్రామకంఠ భూములు, ప్రభుత్వ భూములు, అటవీశాఖ తదితర భూములు ఏమైనా ఉంటే వాటిని గుర్తించి సరిహద్దు రాళ్ల పాతి హద్దులు నిర్ణయించాలని, అనంతరం రైతుల భూములను సర్వే చేయాలని సూచించారు. రైతులు వారి అభ్యంతరాలను తెలియజేయడానికి ఆరు నెలల సమయం ఇవ్వాల్సి ఉందని, కానీ కేవలం రెండు నెలల్లోనే పనులు పూర్తి చేయాలని సర్వే సిబ్బందిపై ఒత్తిడి చేయడంతో తప్పులు దొర్లుతున్నాయని తెలిపారు. సర్వేకి ఇప్పుడున్న సిబ్బందితో పాటు అదనపు సిబ్బందిని నియమించి వారికి అవసరమైన వనరులను సమకూర్చాలని కోరారు. సర్వే సిబ్బందికి ఒక్కొక్క గ్రామానికి రూ.20వేలు నుంచి రూ.30 వేలు వరకు వివిధ రకాల ఖర్చులు అవుతున్నాయని, వాటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రహదారిపై గోతుల పూడ్చివేత

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామం నుంచి మునగపాక వెళ్లే ప్రధాన రహదారిపై పడిన గోతులను గ్రామానికి చెందిన ఆడారి రామకృష్ణ సొంత ఖర్చుతో శనివారం పూడ్చారు. సంక్రాంతి పండగ సందర్భంగా రహదారిపై పలువురు ద్విచక్ర వాహనాలు ప్రయాణం చేస్తున్నారని, గోతులు ఉండడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన స్పందించారు. ఆయన చేసిన పనికి గ్రామస్తులు అభినందించారు.

తిరుమల డెయిరీ రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : తిరుమల డెయిరీ పాలు పోసే రైతులకు డెయిరీ యాజమాన్యం మంజూరు చేసి రూ.3 లక్షల బోనస్, పాల కేన్లు, నిత్యావసర వస్తువులను మండలంలోని అచ్చర్ల గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ ఏరియా మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు, బిఎంసిసి మేనేజర్ నైనంశెట్టి రమణారావు, వెటర్నరీ డాక్టర్ ఎస్.అప్పారావు, మిల్క్ ఏజెంట్ నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పాల కేన్లు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న డెయిరీ ప్రతినిధులు

సంక్రాంతి సందడి

భోగి మంటను కాగుతున్న ఎమ్మెల్యే, కుటుంబీకులు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:తెలుగు వారంతా.. ఎంతో సంతోషంగా, ఘనంగా జరుపుకునే పండగలలో ముఖ్యమైనది సంక్రాంతి. మూడు రోజుల సంబరం శనివారం బోగి వేడుకలతో ఆరంభమైంది. ఆదివారం సంక్రాంతి, సోమవారం కనుమ పండుగ నిర్వహించుకోనున్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో వ్యాపార కూడళ్లు జనాలతో కిక్కిరి పోయాయి. పట్టణ పురవీధుల్లో గంగిరెద్దులు కనువిందు చేశాయి. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం, మరిడమ్మ దేవాలయం, ఉత్తర వాహిని తీరం వద్ద సందడి నెలకొంది. యువత పాటలతో కోలాహలం సంతరించుకుంది. అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద భారీ విద్యుత్ దీపాలంకరణ చేశారు. అబీద్ సెంటర్, పెద్ద బొడ్డేపల్లి పెద్ద మధుం వరకు వ్యాపార కూడళ్లలో కోలాహలం కనిపించింది. హెూల్ సేల్ వస్త్ర దుకాణాలు, నిత్యవసర దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పండుగను సొంత ఊళ్లలో జరుపుకోవడానికి జనం పట్టణాలు వదిలి కుటుంబాలతో పల్లెలకు చేరుకున్నారు. రెండు రోజులుగా బస్టాండ్, ఇతర కూడళ్లు జనంతో రద్దీగా కనిపించాయి. పట్టణాల నుంచి కుటుంబసభ్యుల రాకతో ప్రతీ ఇల్లు సందడిగా మారింది. పిండివంటల ఘుమఘుమలు, ఇంటి ముందు అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, బసవ్వన్నలతో పట్టణంతో పాటుగా పల్లెల్లో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి.

ఉత్తరాయన పుణ్య కాలంలో మార్గశిర పుష్యమాసాల్లో సంక్రాంతి వస్తుంది. సూర్యుడు ఒక్కో మాసంలో ఒక్కో రాశిలోకి వస్తూ మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. అలా సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతిగా చెప్పుకుంటారు. సంక్రాంతి ఎన్నెన్నో సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆధునిక పోకడలతో పండుగలో కొంత కళ తగ్గిపోతున్నా రంగవల్లులు తీర్చి దిద్దడంలో మహిళలు మాత్రం పోటీ పడుతూనే ఉన్నారు. చిన్నారులు పంతగులతో సందడి చేస్తున్నారు. సంక్రాంతిలో భాగంగా ఇళ్ల ముందు వేసే ముగ్గుల్లో గొబ్బెమ్మలు ఆవుపేడతో ముద్దలు చేసి ముగ్గుల మధ్యన పెట్టి పసుపు, కుంకుమ అద్ది పిండితో ముగ్గులు వేసి ఎంతో అందంగా తీర్చిదిద్దారు.బోగిపండ్లతో చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు.సంక్రాంతి అంటేనే ముందుగా అందరికీ గుర్తొచేది పిండి వంటలు. నోరూరించే ఘుమఘుమలు స్వాగతం పలుకుతాయి.

గంగిరెద్దు

స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కుటుంబ సమేతంగా బోగి మంటలు వేసి పండగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గచ్చపావీధిలో కొరుపోలు అప్పలరాజు, కొరుపోలు శ్రీనివాసరావు సంక్రాంతి పండుగ సందర్భంగా చెరుకు గెడలను ఉచితంగా పంపిణీ చేశారు.

పట్టణంలో జనం సందడి

సింహగిరిపై సంబరాలు

భారీగా తరలివచ్చిన భక్తజనం

క్యూ లైన్‌లో ఉన్న భక్తులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహగిరిపై సంక్రాంతి ఉత్సవాలను భోగి మంటలు వేసి శారదాపీఠం చిన్నస్వామి ప్రారంభించారు. భోగి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో సింహగిరి కిక్కిరిసి పోయింది. సింహగిరి గ్రామీణ వాతావరణాన్ని తలపించే విధంగా ఎడ్ల బళ్ళు, గంగిరెద్దులు, గడ్డివాములు, గుడిసెలు, కుండలలో వంటకాలు, నాటు కోళ్లు రంగు వల్లిలతో పచ్చడి తోరణాలతో శోభా యమానంగా కనువిందు చేశాయి. దీంతో భక్తులు ఫోటోలు తీసుకోవడానికి పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణం

సింహాచలం: సింహాచల దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన కొండచిగువ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ ముగింపు సందర్భంగా గోదా దేవి కళ్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో 51 జంటలు పాల్గొన్నాయి. దేవస్థానం తరఫున ఏఈఓ.శ్రీనివాసరావు దంపతులు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోదాదేవి ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలపొందిన వారికి బహుమతులు అందజేశారు.

సంక్రాంతి సంబరాలు

పెందుర్తి:మండలంంలోని దువ్వపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలు సర్పంచ్ చంద్రవాని ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గులు పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు చంద్రవాణిప్రకాష్ మాట్లాడుతూ, ఇటువంటి ఆటలు పోటీలతో మనలో ఐక్యత పెరుగుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ఇలాంటి పండగ రోజుల్లో చాటి చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీను వెంకట్రావు, అప్పలనాయుడు, అప్పలరాజు, శంకర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బహుమతులు ఇస్తున్న సర్పంచ్

ఉత్సాహంగా 'మేలుకొలుపు'

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సిహెచ్ నాగాపురం గ్రామంలో నెల రోజుల నుంచి మేలుకొలుపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ముగ్గుల పోటీలు, అన్న సంతర్పణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్ యలమంచిలి రఘురామ్, భజన బృందం మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఊరేగింపు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామంలో అయ్యప్ప స్వామి ఊరేగింపును స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. ముందుగా రామాలయం వద్ద స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచారు. గ్రామ పురవీధుల్లో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఊరేగించారు. భోగి సందర్భంగా గ్రామంలో ప్రజలందరూ వేకువ జామునే స్నానాలు ముగించుకొని అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉపమాక నుండి నక్కపల్లి వెళ్లే మార్గంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. జానకియపేటకు చెందిన మొల్లి సత్తిబాబు, అప్పలరాజు బైక్‌పై ఉపమాక రోడ్డు గుండా వస్తుండగా ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక సిహెచ్‌సిలో ప్రథమ చికిత్సను అందించి, మెరుగైన వైద్యం కోసం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారణమైన ఆటో కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ శిరీష తెలిపారు.

పట్టుబడ్డ నిందితులు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని పెద ఉప్పలం గ్రామంలో కోడిపందాల శిబిరంపై దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని స్థానిక ఎస్ఐ ప్రసాదరావు విలేకరులకు తెలిపారు. ఈ ఘటనలో రూ.7580నగదును, నాలుగు కోళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. రాయవరం గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశామని, వీరి నుంచి రూ. 1300 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

అంజనాదేవి ట్రస్ట్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్:అంజనాదేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ అధ్యక్షులు పెనుపోతుల నాగు, సెక్రటరీ పైడ సతీష్ ఆధ్వర్యంలో అంజనిదేవి చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, అంజనాదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తకోట రామశేఖర్, అల్లు నరేష్, శ్రీకర్ ప్రసాద్, శ్రావణ్, హర్ష, అఖిల్, దివాకర్, సంతోష్, గోపి, సప్పా నానాజీ, వీసం వెంకటేష్ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు ఆసరా ఏదీ?

ప్రజాశక్తి-కోటవురట్ల:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం ద్వారా అందాల్సిన రుణమాఫీ మూడో విడత నేటికీ అందకపోవడం పట్ల అతివలు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలు రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా నాలుగు విడతలుగా జమ చేస్తున్నట్లు ప్రకటించింది. మొదటి విడత, రెండవ విడత ఇప్పటికే వారి ఖాతాల్లో జమ కాగా మూడో విడత జాప్యం పట్ల మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, వాస్తవంగా ప్రతి ఏటా సెప్టెంబర్ నెలలో జమ చేయాల్సి ఉండగా నానాటికి గడువు తేదీ మించిపోతూ ఉండడంతో మూడో విడత నిధుల కోసం మహిళలు సహా పలు రాజకీయ పార్టీలు చర్చించు కుంటున్నాయి. ఈ ఏడాది ఆసరా పథకం రుణమాఫీ సొమ్ము జమ చేసేందుకు వెలుగు సిబ్బంది ఇప్పటికే సంబంధిత పత్రాలు సేకరించి వేలిముద్రలు సైతం తీసుకున్నారు. డిసెంబరు నెలలోనే

జమ కాని మూడో విడత నగదు

ప్రభుత్వం జమ చేస్తుందని మహిళలు ఎంతో ఆశగా ఎదురు చూశారు. ఈ సంక్రాంతి పండగకు అందుతుందని, ఆసరాగా ఉంటుందని ఆశించిన మహిళలకు నిరాశే ఎదురయింది. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రధానంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటూ ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా వ్యవసాయం ఆశాజనకంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చెరుకు, ప్రత్తి విస్తారంగా పండేది. పండగ సమయంలో చేతికి డబ్బులు అందేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.ప్రభుత్వం, అధికారులు త్వరితగతిన మూడో విడత ఆసరా నిధులు జమ చేస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు.

గిరిజనులకు స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-హుకుంపేట:మండల కేంద్రంలో గిరిజనులు షాపులు కట్టుకోవడానికి స్థలాలు ఇవ్వాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గిరిజన సంఘం భవనంలో అన్ని పార్టీల నేతలు గిరిజన ప్రజలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం గిరిజన సంఘం, అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ, మండల కేంద్రంలో గిరిజనులకు షాపులు కట్టుకోవడానికి రోడ్డు పక్కల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసా, 1/70 గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఇల్లు, షాపులను గిరిజనేతరులు కట్టు కుంటున్నారని రెవెన్యూ యంత్రాంగం చూస్తూ ఊరు కుంటుందన్నారు. గిరిజనేతరుల అక్రమ కట్టడాలు వెంటనే కూల్చాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేగం మత్స్యలింగం, మాజీ జడ్పీటీసీ కొర్ర కాసులమ్మ, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, తడిగిరి సర్పంచ్, డీఎల్ఓ నాయకులు పెనుమల రంజిత్ కుమార్, సీపీఎం మండల కార్యదర్శి వలసనైని లక్ష్మణ్‌రావు, టిడిపి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

సీతారాములకు పూజలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పుత్తడి గైరంపేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సీతారాములకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ సీతారాములకు పళ్ళు, కాయలు సమర్పించారని సర్పంచ్ పత్తి రమణ పేర్కొన్నారు.

భోగి మంటల్లో జిఒ 1 ప్రతుల దగ్ధం

ముగ్గులు వేస్తున్న మహిళలు

ఉత్సాహంగా పోటీలు

ప్రజాశక్తి-కోటవురట్ల:సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బికె పల్లి గ్రామంలో సర్పంచ్ లింగన్న నాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వెంకటాపురం గ్రామంలో బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, గ్రామ సర్పంచ్ ఇందిరా భవాని భోగి పండుగ సందర్భంగా హరిదాసుతో కలిసి కీర్తనలు ఆలపించారు. తంగేడు, కైలాస పట్నం గ్రామాల్లో భోగి పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొలుగొండ:మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం వాలీబాల్ పోటీలను గొలుగొండ ఎస్సై నారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత పండుగల నేపథ్యంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ

ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

ప్రజాశక్తి-రోలుగుంట:ధనుర్మాసం ముగింపును పురస్కరించుకొని గోదాదేవి, గోదారంగనాథుని పటాలను శ్రీసిద్ధి వినాయక బృందం సభ్యులు గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ గత ధనుర్మాసం ప్రారంభం నుండి ముగింపు వరకు 30 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కంచుగుమ్మల, కొండపాలెం, భోగాపురం గ్రామాల్లో చేశామన్నారు.

నక్కపల్లి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం గోదా రంగనాధుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా ఆలయంలో 30 రోజుల నుండి జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. ధనుర్మాస వ్రత మహాత్యం ముగింపులో భాగంగా స్వామివారి పుష్ప తోటలో గోదా రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తుల తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రాజాధిరాజ వాహనంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులతో తిరు వీధి సేవ నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు మాట్లాడుతూ,ఆదివారం ఉదయం వేంకటేశ్వర స్వామికి శాశ్వతల్ప వాహనంపై తిరు వీధి సేవ సేవా నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న భక్తులు

అనకాపల్లిలో జిఒ కాపీలు దగ్ధం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రోడ్లపై ప్రదర్శనలు, రోడ్ షోలను నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసి జిఒ 1 ప్రతులను టిడిపి ఆధ్వర్యాన స్థానిక పరమేశ్వరి పార్కు సెంటర్లో శనివారం భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు, నాయకులు మారిశెట్టి శంకర్రావు, పోలిమేర నాయుడు, బొడ్డేడ మురళి, మల్ల గణేష్, కొణతాల బాల, బుద్ద భువనేశ్వర్ రావు, పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని పంచదార్ల గ్రామంలో మాజీ ఎంపీపీ లక్ష్మీ, టిడిపి మండల అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిఒ 1 కాపీని భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : జీవో నెంబర్ 1 రద్దు చేయాలని కోరుతూ జీవో కాపీలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలిలో భోగి మంటలో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు బత్తుల తాతయ్య బాబు, గోకవాడ కోటేశ్వరరావు, దొంకిన అప్పలనాయుడు, ముచ్చకర్ల తాతయ్యలు, గొన్నాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోలుగుంటలో....

కశింకోట : భోగి పండుగ సందర్భంగా మండలంలోని తీడ గ్రామంలో టిడిపి నాయకులు జిఒ 1 పత్రులను భోగి మంటల్లో తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పార్టీ నాయకులు కొట్ని బాలాజీ, కాయల మురళి, ఉగ్గిన రమణమూర్తి, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, చిరికి సన్యాసి నాయుడు, మెడిసెట్టి సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని వెన్నెలపాలెం గ్రామంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు స్వగృహంలో టిడిపి నాయకులు భోగి వేడుకలు నిర్వహించి, చీకటి జిఒ కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైల వరలక్ష్మి, గొంప మారునాయుడు, వాసిరెడ్డి ఈశ్వరరావు, బండారు వీరు నాయుడు, పైల రమణాజీ, పైల ప్రసాదు, లోకిరెడ్డి సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : జీవో -1ను రద్దు చేయాలని కోరుతూ టిడిపి నాయకులు చీకటి జీవోను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సోమిరెడ్డి గోవింద, ఆదిరెడ్డి వరలక్ష్మి, చింతా సాంబమూర్తి పాల్గొన్నారు.

అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో వన్ కాపీలను టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కర్రి ఆదిబాబు తదితరులు శనివారం భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్ల చిన్నబాబు, మల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన భోగి మంటల్లో ప్రజా వ్యతిరేక ఒకటో నెంబర్ జిఒ ప్రతులను ఆ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. సైకో పోవాలి అన్న నినాదంతో కూడిన ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, గంటా నూకరాజు, డిఎవిన్ రాజు, మూడో వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ, పార్టీ నాయకులు టి సూరిబాబు, పాసి నరసింగరావు, జె గణేష్ రెడ్డి, ఎం సంజీవ్ కుమార్, కనకల అప్పల నాయుడు, గరే సదా నంద తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి:జాతీయ రహదారిపై సభలు, ప్రదర్శనలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 1ని రద్దు చేయాలని టిడిపి శ్రేణులు డిమాండ్ చేశారు. మండలంలోని డిఎల్ పురం, గొడిచెర్ల, దొంకాడ, రాజయ్యపేట తదితర గ్రామాల్లో శనివారం భోగిమంటల్లో జీవో 1 ప్రతులను దగ్ధం చేశారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కెందుకే చీకటి జీవోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, పిక్కి కోదండరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన దగ్ధం

ప్రజాశక్తి-పెందుర్తి :97సుజాత నగర్ ఏ జోన్ పార్క్ వద్ద జీవో 1 రద్దు చేయాలని భోగి మంటల వద్ద సిఐటియు ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు శంకర్రావు మాట్లాడుతూ, చీకటి జీవోలు తీసుకొచ్చి ప్రజా సంఘాల గొంతుకు నొక్కడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మన భావాలను ప్రజలు తెలియచేయ కపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇలాగే కొనసాగితే వైసిపి రానున్న రోజుల్లో ఇంటికి వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ స్వామి, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిఒ కాపీలు దగ్ధం చేస్తున్న నాయకులు

రోలుగుంట:తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 1 పత్రాలను శనివారం మండలంలోని నిండుగొండ గ్రామంలో టీడీపీ నాయకులు భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నంరూరల్:పట్టణంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంట భోగి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిఒ 1 కాపీలను భోగి మంటల్లో వేశారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వాని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న సతీమణి పద్మావతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో మాట్లాడుతున్న అయ్యన్న

సిపిఐ ఆధ్వర్యాన

కలెక్టరేట్ : జిఒ నెంబర్ 1ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భోగి మంటలో ఆ జిఒ ప్రతులను తగులబెట్టారు. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ ప్రతిపక్షాల సభలు, సమావేశాలు, రోడ్డు షోలు, ప్రదర్శనలు నిర్వహించకుండా బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని జిఒ నెంబర్ 1 పేరిట విడుదల చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె.రెహమాన్, పి.చంద్రశేఖర్, సివిన్.క్షేత్రపాల్, నాయ కులు ఎస్.మురళి, జి.కాసులరెడ్డి, ఎ.దేముడమ్మ పాల్గొన్నారు.

గాజువాక : సిపిఐ ఆధ్వర్యాన గాజువాక కాకతీయ కూడలిలో జిఒ 1 ప్రతులను భోగి మంటలో వేసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, పల్లేటి పోలయ్య, జి.ఆనంద్, ఎ.శ్రీనివాసరావు, కె.అచ్యుతరావు, అప్పారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

విశాఖ నగరంలో నిరసన చేపడుతున్న సిపిఐ నాయకులు

దాతల ఉదారత

పలు చోట్ల రగ్గులు, దుప్పట్ల పంపిణీ

రగ్గులు పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని లింగంపేట గ్రామంలో గ్రామ సంకీర్తన నిర్వహించారు. 10 మంది పేద వృదులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతకేడిపేట, కొంతసింగి, ఏఎల్‌పురం సత్య సాయి భక్తులు, గ్రామ మాజీ సర్పంచ్ అప్పలనాయుడు, త్రిమూర్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:స్థానిక వ్యాపారవేత్త వెలగా నారాయణరావు దంపతులు పట్టణంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా పేదలకు నారాయణరావు దంపతులు దుస్తులు పంపిణీ చేశారు.

నర్సీపట్నం రూరల్:నర్సీపట్నంలో తమ వ్యాపార సంస్థల వద్ద మహిళలకు చీరలు, దుప్పట్లను శ్రీరామ గ్రూప్స్ అధినేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మనాభుని కన్నయ్య శెట్టి, చిన్న బాబు విలేకరులతో మాట్లాడుతూ, తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు పద్మనాభుని శ్రీరామ మూర్తి, చెల్లయమ్మ పేరు మీదుగా ప్రతి సంవత్సరం పేద మహిళలకు చీరలు, దుప్పట్లు, శివరాత్రి రోజున స్టీలు సామాన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజల ఆశీర్వాదంతో వ్యాపారాల్లో అంచెలంచెలుగా ఎదిగామని, ప్రతి సంవత్సరం తమకు తోచిన సహాయం పేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో చీరలు ఇస్తున్న దాతలు